CHAPTER 14

# సాంఖ్యక శాస్త్రం (Notes)

PREPARED BY: BALABHADRA SURESH





1. సాంఖ్యక శాస్త్రం పితామహుడు - సర్ రోనాల్డ్ ఎ.ఫిషర్..
2. భారత సాంఖ్యక శాస్త్ర పితామహుడు *పి.సి. మహలనోబిస్.* .
3. కేంద్రీయ స్థాన కొలతలు

   i) అంకగణిత సగటు    ii) బాహుళకము    iii) మధ్యగతం

4. అవర్గీకృత దత్తాంశానికి అంకగణిత సగటు:

   (i) దత్తాంశంలోని రాశులు $x_1, x_2, x_3, \dots\dots\dots, x_n$ అయిన

   $$\text{సగటు } (\bar{x}) = \frac{\text{రాశుల మొత్తం}}{\text{రాశుల సంఖ్య}} = \frac{x_1 + x_2 + x_3 + \cdots\dots\dots, +x_n}{n} = \frac{\sum x_i}{n}$$

   (ii) దత్తాంశంలోని రాశులు $x_1, x_2, x_3, \dots, x_n$ మరియు వాటి పౌనఃపున్యములు వరుసగా $f_1, f_2, f_3, \dots, f_n$ అయిన

   $$\text{సగటు}(\bar{x}) = \frac{f_1x_1 + f_2x_2 + f_3x_3 + \cdots + f_nx_n}{f_1 + f_2 + f_3 + \cdots\dots\dots, +f_n} = \frac{\sum f_i x_i}{\sum f_i}$$

Example-1: కింది పట్టిక నుండి విద్యార్థులు పొందిన మార్కుల సగటు కనుగొనుము .

| పొందిన మార్కులు ($x_i$) | 10 | 20 | 36 | 40 | 50 | 56 | 60 | 70 | 72 | 80 | 88 | 92 | 95 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య ($f_i$) | 1 | 1 | 3 | 4 | 3 | 2 | 4 | 4 | 1 | 1 | 2 | 3 | 1 |

సాధన :

| పొందిన మార్కులు ($x_i$) | విద్యార్థుల సంఖ్య ($fi$) | $f_ix_i$ |
|---|---|---|
| 10 | 1 | 10 |
| 20 | 1 | 20 |
| 36 | 3 | 108 |
| 40 | 4 | 160 |
| 50 | 3 | 150 |
| 56 | 2 | 112 |
| 60 | 4 | 240 |
| 70 | 4 | 280 |
| 72 | 1 | 72 |
| 80 | 1 | 80 |
| 88 | 2 | 176 |
| 92 | 3 | 276 |
| 95 | 1 | 95 |
| మొత్తం | $\sum f_i = 30$ | $\sum f_ix_i = 1779$ |

$$\text{సగటు } (\bar{x}) = \frac{\sum f_i x_i}{\sum f_i} = \frac{1779}{30} = 59.3$$

మార్కుల సగటు = 59.3

BALABHADRA SURESH

**వర్గీకృత దత్తాంశం సగటు -ప్రత్యక్ష పద్ధతి :**

సగటు $(\bar{x}) = \frac{\sum f_i x_i}{\sum f_i}$

$f_i = i$ వ తరగతి పౌనఃపున్యం

$x_i = i$ వ తరగతి మార్కు (తరగతి మధ్యవిలువ )

ఉదాహరణ : క్రింది వర్గీకృత దత్తాంశం సగటు కనుగొనుము .

| తరగతి అంతరం | 10-25 | 25-40 | 40-55 | 55-70 | 70-85 | 85-100 |
|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 2 | 3 | 7 | 6 | 6 | 6 |

సాధన :

| తరగతి అంతరం | విద్యార్థులసంఖ్య $(f_i)$ | తరగతి మధ్యవిలువ $(x_i)$ | $f_i x_i$ |
|---|---|---|---|
| 10-25 | 2 | 17.5 | 35.0 |
| 25-40 | 3 | 32.5 | 97.5 |
| 40-55 | 7 | 47.5 | 332.5 |
| 55-70 | 6 | 62.5 | 375.0 |
| 70-85 | 6 | 77.5 | 465.0 |
| 85-100 | 6 | 92.5 | 555.0 |
| మొత్తం | $\sum f_i = 30$ | | $\sum f_i x_i = 1860.0$ |

సగటు $(\bar{x}) = \frac{\sum f_i x_i}{\sum f_i}$

$= \frac{1860}{30}$

$= 62$

**వర్గీకృత దత్తాంశం సగటు-"విచలన పద్ధతి " లేదా "ఊహించిన సగటు పద్ధతి ":**

సగటు $(\bar{x}) = a + \frac{\sum f_i d_i}{\sum f_i}$

$a =$ ఊహించిన సగటు ($x_i$ లలో ఒకటి ).

$f_i = i$ వ తరగతి పౌనఃపున్యం

$d_i = x_i - a.$

$x_i = i$ వ తరగతి మార్కు (తరగతి మధ్యవిలువ ).

ఉదాహరణ : : క్రింది వర్గీకృత దత్తాంశం సగటు కనుగొనుము

| తరగతి అంతరం | 10-25 | 25-40 | 40-55 | 55-70 | 70-85 | 85-100 |
|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 2 | 3 | 7 | 6 | 6 | 6 |

సాధన :

| తరగతి అంతరం | విద్యార్థుల సంఖ్య ( $f_i$) | తరగతి చిహ్నం ($x_i$ ) | $d_i = x_i - 47.5$ <br> $x_i = a$ | $f_i d_i$ |
|---|---|---|---|---|
| 10-25 | 2 | 17.5 | -30 | -60 |
| 25-40 | 3 | 32.5 | -15 | -45 |
| 40-55 | 7 | 47.5 ($a$) | 0 | 0 |
| 55-70 | 6 | 62.5 | 15 | 90 |
| 70-85 | 6 | 77.5 | 30 | 180 |
| 85-100 | 6 | 92.5 | 45 | 270 |
| మొత్తం | $\sum f_i$=30 | | | $\sum f_i d_i = 435$ |

14.5
30) 435.0
30
135
120
150
150
0

సగటు $(\bar{x}) = a + \frac{\sum f_i d_i}{\sum f_i} = 47.5 + \frac{435}{30} = 47.5 + 14.5 = 62$

**వర్గీకృత దత్తాంశం సగటు-"సంక్షిప్త విచలన పద్ధతి" లేదా "సోపానవిచలన పద్ధతి" :**

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$a$ = ఊహించిన సగటు ($x_i$ లలో ఒకటి ).

$f_i$ = $i$ వ తరగతి పౌనఃపున్యం

$u_i = \frac{x_i - a}{h}$

$x_i$ = $i$ వ తరగతి మార్కు (తరగతి మధ్యవిలువ )

$h$ = తరగతి పొడవు .

ఉదాహరణ : క్రింది వర్గీకృత దత్తాంశం సగటు సంక్షిప్త విచలన పద్ధతి కనుగొనుము

| తరగతి అంతరం | 10-25 | 25-40 | 40-55 | 55-70 | 70-85 | 85-100 |
|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 2 | 3 | 7 | 6 | 6 | 6 |

Sol:

BALABHADRA SURESH

| తరగతి అంతరం | విద్యార్థుల సంఖ్య ($f_i$) | తరగతి మధ్య విలువ ($x_i$) | $d_i = x_i - a$ | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|---|
| 10-25 | 2 | 17.5 | -30 | -2 | -4 |
| 25-40 | 3 | 32.5 | -15 | -1 | -3 |
| 40-55 | 7 | 47.5 | 0 | 0 | 0 |
| 55-70 | 6 | 62.5 | 15 | 1 | 6 |
| 70-85 | 6 | 77.5 | 30 | 2 | 12 |
| 85-100 | 6 | 92.5 | 45 | 3 | 18 |
| మొత్తం | $\sum f_i$=30 | | | $\sum f_i u_i$ =29 | |

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right)$

$= 47.5 + \frac{29}{30} \times 15$

$= 47.5 + \frac{29}{2}$

$= 47.5 + 14.5 = 62$

విద్యార్థులు సాధించిన మార్కుల సగటు = 62

Example-2: కింది పట్టిక నుండి మహిళా ఉపాధ్యాయుల సగటు శాతాన్ని కనుక్కోండి .

| మహిళా ఉపాధ్యాయులశాతం | 15 - 25 | 25 - 35 | 35 – 45 | 45 - 55 | 55 - 65 | 65 - 75 | 75 – 85 |
|---|---|---|---|---|---|---|---|
| రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య | 6 | 11 | 7 | 4 | 4 | 2 | 1 |

Sol: $a = 50$

| మహిళా ఉపాధ్యాయుల శాతం | రాష్ట్రాల/కేంద్ర పాలితప్రాంతాల సంఖ్య | $x_i$ | $d_i = x_i - 50$ | $u_i = \frac{x_i - 50}{10}$ | $f_i x_i$ | $f_i d_i$ | $f_i u_i$ |
|---|---|---|---|---|---|---|---|
| 15 – 25 | 6 | 20 | -30 | -3 | 120 | -180 | -18 |
| 25 – 35 | 11 | 30 | -20 | -2 | 330 | -220 | -22 |
| 35 – 45 | 7 | 40 | -10 | -1 | 280 | -70 | -7 |
| 45 – 55 | 4 | 50 | 0 | 0 | 200 | 0 | 0 |
| 55 – 65 | 4 | 60 | 10 | 1 | 240 | 40 | 4 |
| 65 – 75 | 2 | 70 | 20 | 2 | 140 | 40 | 4 |
| 75 – 85 | 1 | 80 | 30 | 3 | 80 | 30 | 3 |
| మొత్తం | 35 | | | | 1390 | -360 | -36 |

BALABHADRA SURESH

పై పట్టిక నుండి, $\sum f_i = 35, \sum f_i x_i = 1390, \sum f_i d_i = -360, \sum f_i u_i = -36$.

ప్రత్యక్ష పద్ధతి ద్వారా $\bar{x} = \frac{\sum f_i x_i}{\sum f_i} = \frac{1390}{35} = 39.71$

ఊహించిన సగటు పద్ధతి ద్వారా $\bar{x} = a + \frac{\sum f_i d_i}{\sum f_i} = 50 + \frac{-360}{35} = 50 - 10.29 = 39.71$

సోపాన విచలన పద్ధతి ద్వారా $\bar{x} = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h = 50 + \frac{-36}{35} \times 10 = 39.71$

$\therefore$ గ్రామీణ ప్రాంత ప్రాథమిక పాఠశాలల్లో గల మహిళా ఉపాధ్యాయుల సగటు శాతము = 39.71.

ఉదాహరణ -3: సరియైన పద్ధతిని ఎంచుకొని బౌలర్లు సాధించిన సగటు వికెట్లను కనుగొనుము .

| వికెట్ల సంఖ్య | 20 - 60 | 60 - 100 | 100 - 150 | 150 - 250 | 250 - 350 | 350 – 450 |
|---|---|---|---|---|---|---|
| బౌలర్ల సంఖ్య | 7 | 5 | 16 | 12 | 2 | 3 |

సాధన :

| వికెట్ల సంఖ్య | బౌలర్ల సంఖ ($f_i$) | $x_i$ | $d_i = x_i - a$ | $u_i = \frac{x_i - a}{h}$ ($h = 20$) | $f_i u_i$ |
|---|---|---|---|---|---|
| 20 – 60 | 7 | 40 | -160 | -8 | -56 |
| 60 – 100 | 5 | 80 | -120 | -6 | -30 |
| 100 – 150 | 16 | 125 | -75 | -3.75 | -60 |
| 150 – 250 | 12 | 200 ($a$) | 0 | 0 | 0 |
| 250 – 350 | 2 | 300 | 100 | 5 | 10 |
| 350 – 450 | 3 | 400 | 200 | 10 | 30 |
| మొత్తం | $\sum f_i$=45 | | | $\sum f_i u_i$=–146+40= | -106 |

అందువల్ల $\bar{x} = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h = 200 + \frac{-106}{45} \times 20 = 200 - 47.11 = 152.89$

45 మంది బౌలర్లు వన్డే క్రికెట్‌లో సాధించిన వికెట్ల సగటు = 152.89.

## అభ్యాసము - 14.1

1. సగటున ఒక ఇంటికి ఎన్ని మొక్కలు నాటినారో కనుక్కోండి .

| మొక్కల సంఖ్య | 0 - 2 | 2 - 4 | 4 – 6 | 6 - 8 | 8 - 10 | 10 - 12 | 12 – 14 |
|---|---|---|---|---|---|---|---|
| ఇండ్ల సంఖ్య | 1 | 2 | 1 | 5 | 6 | 2 | 3 |

సాధన :

| మొక్కల సంఖ్య | ఇండ్ల సంఖ్య ($f_i$) | తరగతి మధ్యవిలువ ($x_i$) | $f_i x_i$ |
|---|---|---|---|
| 0-2 | 1 | 1 | 1 |
| 2-4 | 2 | 3 | 6 |
| 4-6 | 1 | 5 | 5 |
| 6-8 | 5 | 7 | 35 |
| 8-10 | 6 | 9 | 54 |
| 10-12 | 2 | 11 | 22 |
| 12-14 | 3 | 13 | 39 |
| | $\sum f_i = 20$ | | $\sum f_i x_i = 162$ |

$\sum f_i = 20 , \sum f_i x_i = 162$

సగటు $(\bar{x}) = \frac{\sum f_i x_i}{\sum f_i} = \frac{162}{20} = 8.1$

2. కర్మాగారం లోని కార్మికుల సగటు భత్యమును కనుక్కోండి .

| దినసరిభత్యము (₹) | 200 - 250 | 250 - 300 | 300 - 350 | 350 - 400 | 400– 450 |
|---|---|---|---|---|---|
| కార్మికుల సంఖ్య | 12 | 14 | 8 | 6 | 10 |

సాధన :

| దినసరి భత్యము | కార్మికుల సంఖ్య ($f_i$) | తరగతి మధ్యవిలువ ($x_i$) | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|
| 200-250 | 12 | 225 | -1 | -12 |
| 250-300 | 14 | $275 \rightarrow a$ | 0 | 0 |
| 300-350 | 8 | 325 | 1 | 8 |
| 350-400 | 6 | 375 | 2 | 12 |
| 400-450 | 10 | 425 | 3 | 30 |
| | $\sum f_i = 50$ | | $\sum f_i u_i = -12 + 50 = 38$ | |

$a = 275 , h = 50, \sum f_i = 50, \sum f_i u_i = 38$

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$= 275 + \frac{38}{50} \times 50$

$= 275 + 38$

$= 313$

BALABHADRA SURESH

కర్మాగారం లోని కార్మికుల సగటు భత్యము ₹ 313

3. పిల్లల సగటు చేతి ఖర్చు ₹ 18 అయిన క్రింది పట్టికలో లోపించిన పౌనఃపున్యం ($f$) ను కనుగొనుము .

| పిల్లల రోజువారి చేతిఖర్చు ( ) | 11 - 13 | 13 - 15 | 15 - 17 | 17 - 19 | 19 - 21 | 21 - 23 | 23 - 25 |
|---|---|---|---|---|---|---|---|
| పిల్లల సంఖ్య | 7 | 6 | 9 | 13 | $f$ | 5 | 4 |

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యం ($f_i$) | తరగతి మార్కు ($x_i$) | $f_i x_i$ |
|---|---|---|---|
| 11-13 | 7 | 12 | 84 |
| 13-15 | 6 | 14 | 84 |
| 15-17 | 9 | 16 | 144 |
| 17-19 | 13 | 18 | 234 |
| 19-21 | $f$ | 20 | $20f$ |
| 21-23 | 5 | 22 | 110 |
| 23-25 | 4 | 24 | 96 |
| | $\sum f_i = 44 + f$ | | $\sum f_i x_i = 752 + 20f$ |

పిల్లల సగటు చేతి ఖర్చు =₹ 18

$$\frac{\sum f_i x_i}{\sum f_i} = 18$$

$$\frac{752 + 20f}{44 + f} = 18$$

$$752 + 20f = 18(44 + f)$$

$$752 + 20f = 792 + 18f$$

$$20f - 18f = 792 - 752$$

$$2f = 40 \quad \Rightarrow f = \frac{40}{2} \quad \therefore f = 20$$

4. క్రింది పట్టిక నుపయోగించి స్త్రీల యొక్క హృదయ స్పందనల సరాసరి (ఒక నిమిషానికి )కనుక్కోండి .

| హృదయస్పందనలసంఖ్య/నిమిషం | 65-68 | 68-71 | 71-74 | 74-77 | 77-80 | 80-83 | 83-86 |
|---|---|---|---|---|---|---|---|
| స్త్రీల సంఖ్య | 2 | 4 | 3 | 8 | 7 | 4 | 2 |

సాధన :

| హృదయ స్పందనల సంఖ్య /నిమిషం | స్త్రీల సంఖ్య ($f_i$) | తరగతి మధ్యవిలువ ($x_i$) | $d_i = x_i - a$ | $f_i d_i$ |
|---|---|---|---|---|
| 65-68 | 2 | 66.5 | -9 | -18 |
| 68-71 | 4 | 67.5 | -6 | -24 |
| 71-74 | 3 | 72.5 | -3 | -9 |
| 74-77 | 8 | 75.5→ $a$ | 0 | 0 |
| 77-80 | 7 | 78.5 | 3 | 21 |
| 80-83 | 4 | 81.5 | 6 | 24 |
| 83-86 | 2 | 84.5 | 9 | 18 |
| | $\sum f_i = 30$ | | $\sum f_i d_i = -51 + 63 = 12$ | |

సగటు $(\bar{x}) = a + \frac{\sum f_i d_i}{\sum f_i}$

BALABHADRA SURESH

$= 75.5 + \frac{12}{30}$
$= 75.5 + \frac{2}{5}$
$= 75.5 + 0.4$
$= 75.9$

5. ఒక్కొక్క పెట్టెలో ఉండే నారింజపండ్ల సగటు కనుక్కోండి . ఏ పద్ధతి ఎంచుకుంటారు .

| నారింజపండ్ల సంఖ్య | 10-14 | 15–19 | 20-24 | 25-29 | 30–34 |
|---|---|---|---|---|---|
| పెట్టెల సంఖ్య | 15 | 110 | 135 | 115 | 25 |

సాధన: పౌనఃపున్యములు పెద్దగా ఉన్నాయి కావున సంక్షిప్త విచలన పద్ధతి ఎంచుకుంటాను.

| నారింజపండ్ల సంఖ్య | పెట్టెల సంఖ్య $(f_i)$ | తరగతి మధ్యవిలువ $(x_i)$ | $d_i = x_i - a$ | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|---|
| 10-14 | 15 | 12 | -10 | -2 | -30 |
| 15-19 | 110 | 17 | -5 | -1 | -110 |
| 20-24 | 135 | $22 \rightarrow a$ | 0 | 0 | 0 |
| 25-29 | 115 | 27 | 5 | 1 | 115 |
| 30-34 | 25 | 32 | 10 | 2 | 50 |
| | $\sum f_i = 400$ | | | $\sum f_i u_i = -140 + 165 = 25$ | |

$a = 22, h = 5, \sum f_i = 400, \sum f_i u_i = 25$

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$= 22 + \frac{25}{400} \times 5$
$= 22 + \frac{5}{16}$
$= 22 + 0.31$
$= 22.31$

6. తగు పద్ధతిని ఎంచుకొని ఒక్కో కుటుంబానికి అయ్యే సగటు భోజన ఖర్చును కనుక్కోండి .

| దినసరిభోజనఖర్చు (₹) | 100-150 | 150-200 | 200-250 | 250-300 | 300-350 |
|---|---|---|---|---|---|
| కుటుంబాల సంఖ్య | 4 | 5 | 12 | 2 | 2 |

సాధన : తరగతి అంతరాలు పెద్దగా ఉన్నాయి కావున సంక్షిప్త విచలన పద్ధతి ఎంచుకుంటాను

| తరగతి అంతరాలు | పౌనఃపున్యం $(f_i)$ | తరగతి మధ్యవిలువ $(x_i)$ | $d_i = (x_i - a)$ a = 225 | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|---|
| 100-150 | 4 | 125 | -100 | -2 | -8 |
| 150-200 | 5 | 175 | -50 | -1 | -5 |
| 200-250 | 12 | 225 | 0 | 0 | 0 |
| 250-300 | 2 | 275 | 50 | 1 | 2 |
| 300-350 | 2 | 325 | 100 | 2 | 4 |
| | $\sum f_i = 25$ | | | | $\sum f_i u_i = -7$ |

$a = 225, h = 50, \sum f_i = 25, \sum f_i u_i = -7$

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$= 225 + \left(\frac{-7}{\cancel{25}}\right) \times \cancel{5}\ 2$

$= 225 + (-7) \times 2$

$= 225 - 14$

$= 211$

ఒక్కో కుటుంబానికి అయ్యే సగటు భోజన ఖర్చు Rs. 211.

7. గాలిలో గల సగటు $SO_2$ గాఢతను కనుక్కోండి .

| $SO_2$ యొక్క గాఢత (in ppm) | 0.00-0.04 | 0.04-0.08 | 0.08-0.12 | 0.12-0.16 | 0.16-0.20 | 0.20-0.24 |
|---|---|---|---|---|---|---|
| పౌనఃపున్యము | 4 | 9 | 9 | 2 | 4 | 2 |

Sol:

| $SO_2$ యొక్క గాఢత | పౌనఃపున్యం ($f_i$) | తరగతి మధ్యవిలువ ($x_i$) | $f_i x_i$ |
|---|---|---|---|
| 0.00-0.04 | 4 | 0.02 | 0.08 |
| 0.04-0.08 | 9 | 0.06 | 0.54 |
| 0.08-0.12 | 9 | 0.10 | 0.90 |
| 0.12-0.16 | 2 | 0.14 | 0.28 |
| 0.16-0.20 | 4 | 0.18 | 0.72 |
| 0.20-0.24 | 2 | 0.22 | 0.44 |
| | $\sum f_i = 30$ | | $\sum f_i x_i = 2.96$ |

```
      0.0986
30 )  2.96
      270
     ----
      260
      240
     ----
       200
       180
      ----
        20
      ----
```

$\sum f_i = 30$ , $\sum f_i x_i = 2.96$

సగటు $(\bar{x}) = \frac{\sum f_i x_i}{\sum f_i} = \frac{2.96}{30} = 0.099$

8. క్రింది పట్టిక నుండి ఒక విద్యార్థి సగటు హాజరు ఎంత ?

| రోజుల సంఖ్య | 35-38 | 38-41 | 41-44 | 44-47 | 47-50 | 50-53 | 53-56 |
|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 1 | 3 | 4 | 4 | 7 | 10 | 11 |

సాధన :

| తరగతి అంతరాలు | పౌనఃపున్యం ($f_i$) | తరగతి మధ్యవిలువ($x_i$) | $(x_i - a)$ a = 48.5 | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|---|
| 35-38 | 1 | 36.5 | -12 | -4 | -4 |
| 38-41 | 3 | 39.5 | -9 | -3 | -9 |
| 41-44 | 4 | 42.5 | -6 | -2 | -8 |
| 44-47 | 4 | 45.5 | -3 | -1 | -4 |
| 47-50 | 7 | 48.5→ $a$ | 0 | 0 | 0 |
| 20-53 | 10 | 51.5 | 3 | 1 | 10 |
| 53-56 | 11 | 54.5 | 6 | 2 | 22 |
| | $\sum f_i = 40$ | | | $\sum f_i u_i = -25 + 32 = 7$ | |

$a = 48.5,\qquad h = 3$ , $\sum f_i = 40$ , $\sum f_i u_i = 7$

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$= 48.5 + \frac{7}{40} \times 3$

$= 48.5 + \frac{21}{40}$

$= 48.5 + 0.5$

BALABHADRA SURESH

$= 49$

ఒక విద్యార్థి సగటు హాజరు =49

9. సగటు అక్షరాస్యతా రేటును కనుక్కోండి .

| అక్షరాస్యతరేటు (%) | 45–55 | 55-65 | 65-75 | 75-85 | 85-95 |
|---|---|---|---|---|---|
| పట్టణాల సంఖ్య | 3 | 10 | 11 | 8 | 3 |

సాధన :

| తరగతి అంతరాలు | పౌనఃపున్యం $(f_i)$ | తరగతి మధ్యవిలువ$(x_i)$ | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|
| 45-55 | 3 | 50 | -2 | -6 |
| 55-65 | 10 | 60 | -1 | -10 |
| 65-75 | 11 | $70 \rightarrow a$ | 0 | 0 |
| 75-85 | 8 | 80 | 1 | 8 |
| 85-95 | 3 | 90 | 2 | 6 |
| | $\sum f_i = 35$ | | $\sum f_i u_i = -16 + 14 = -2$ | |

$a = 70, \quad h = 10\ , \sum f_i = 35 , \sum f_i u_i = -2$

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$= 70 + \frac{(-2)}{35} \times 10$

$= 70 - \frac{4}{7}$

$= 70 - 0.57 = 69.43$

∴ సగటు అక్షరాస్యతా రేటు=69.43%

**అవర్గీకృత దత్తాంశమునకు బాహుళకము:**

ఇవ్వబడిన పరిశీలనల్లో లేదా రాసులలో ఎక్కువసార్లు పునరావృతం అయ్యే రాశిని "బాహుళకము" అందురు .

**ఉదాహరణ -4** :10 క్రికెట్ మ్యాచ్ లలో ఒక బౌలర్ తీసిన వికెట్లు క్రింది విధంగా ఉన్నాయి 2, 6, 4, 5, 0, 2, 1, 3, 2, 3. ఈ దత్తాంశానికి 'బాహుళకాన్ని'కనుక్కోండి .

సాధన : దత్తాంశము లోని రాసులను ఒక క్రమ పద్ధతి లో అమర్చగా

0, 1, 2, 2, 2, 3, 3, 4, 5, 6

2 ఎక్కువసార్లు పునరావృతం అయినది కావున . బాహుళకము=2



**ఇవి చేయండి**

1. ఈ క్రింది దత్తాంశానికి 'బాహుళకాన్ని'కనుక్కోండి .

a) 5, 6, 9, 10, 6, 12, 3, 6, 11, 10, 4, 6, 7

Sol: దత్తాంశము లోని రాసులను ఒక క్రమ పద్ధతి లో అమర్చగా

3, 4, 5, 6, 6, 6, 6, 7, 9, 10, 10, 11, 12

6 ఎక్కువసార్లు పునరావృతం అయినది కావున . బాహుళకము=6

b) 20, 3, 7, 13, 3, 4, 6, 7, 19, 15, 7, 18, 3.

Sol: దత్తాంశము లోని రాసులను ఒక క్రమ పద్ధతి లో అమర్చగా

3, 3, 3, 4, 6, 7, 7, 7, 13, 15, 18, 19, 20.

BALABHADRA SURESH

3,7 ఎక్కువసార్లు పునరావృతం అయ్యాయి కావున . బాహుళకము = 3 మరియు 7

c) 2, 2, 2, 3, 3, 3, 4, 4, 4, 5, 5, 5, 6, 6, 6 Sol: బాహుళకము లేదు .

## వర్గీకృత దత్తాంశానికి "బాహుళకము" కనుగొనుట :

గరిష్ఠ పౌనఃపున్యం ఉన్న తరగతిని బాహుళక తరగతిగా తీసుకోవాలి

$$\text{బాహుళకము} = l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$$

ఇచ్చట $l$ = బాహుళక తరగతి యొక్క దిగువ హద్దు .

$f_1$ = బాహుళక తరగతికి యొక్క పౌనఃపున్యం

$f_0$ = బాహుళక తరగతికి ముందున్న తరగతి యొక్కపౌనఃపున్యం

$f_2$ = బాహుళక తరగతికి తరువాత నున్న తరగతి యొక్కపౌనఃపున్యం

$h$ = బాహుళక తరగతి యొక్క

ఉదాహరణ -5:క్రింది దత్తాంశానికి "బాహుళకము" కనుగొనుము .

| కుటుంబపరిమాణం | 1-3 | 3-5 | 5-7 | 7-9 | 9-11 |
|---|---|---|---|---|---|
| కుటుంబాల సంఖ్య | 7 | 8 | 2 | 2 | 1 |

సాధన: . గరిష్ఠ పౌనఃపున్యం = 8 కావున బాహుళక తరగతి = 3-5

| కుటుంబపరిమాణం | కుటుంబాల సంఖ్య |
|---|---|
| 1-3 | 7→ $f_0$ |
| $l$ =3-5 | 8→ $f_1$ |
| 5-7 | 2→ $f_2$ |
| 7-9 | 2 |
| 9-11 | 1 |

$l = 3, f_1 = 8, f_0 = 7, f_2 = 2, h = 2$

$$\text{బాహుళకము} = l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$$
$$= 3 + \left(\frac{8-7}{2 \times 8 - 7 - 2}\right) \times 2$$
$$= 3 + \left(\frac{1}{7}\right) \times 2$$
$$= 3 + \frac{2}{7} == 3 + 0.286$$

ఉదాహరణ-6: ఈ క్రింది దత్తాంశమునకు బాహుళకమును కనుగొనుము .బాహుళకము మరియు సగటులను పోల్చి ,వ్యాఖ్యానించుము .

| తరగతి అంతరం | 10-25 | 25-40 | 40-55 | 55-70 | 70-85 | 85-100 |
|---|---|---|---|---|---|---|
| పౌనఃపున్యం | 2 | 3 | 7 | 6 | 6 | 6 |

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యం ($f_i$) | తరగతి మార్కు | $d_i = x_i - a$ | $u_i = \frac{x_i - a}{h}$ h = 15 | $f_i u_i$ |
|---|---|---|---|---|---|
| 10-25 | 2 | 17.5 | -30 | -2 | -4 |
| 25-40 | 3→ $f_0$ | 32.5 | -15 | -1 | -3 |
| 40-55 | 7→ $f_1$ | 47.5 → $a$ | 0 | 0 | 0 |
| 55-70 | 6→ $f_2$ | 62.5 | 15 | 1 | 6 |
| 70-85 | 6 | 77.5 | 30 | 2 | 12 |
| 85-100 | 6 | 92.5 | 45 | 3 | 18 |
| Total | $\sum f_i$=30 | | | | $\sum f_i u_i$=29 |

BALABHADRA SURESH

బాహుళకము : గరిష్ఠ పౌనఃపున్యం=7. కావున బాహుళక తరగతి=40-55

$$l = 40, f_1 = 7,\ f_0 = 3, f_2 = 6, h = 15$$

$$\text{బాహుళకము} = l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$$

$$= 40 + \left(\frac{7-3}{2 \times 7 - 3 - 6}\right) \times 15$$

$$= 40 + \frac{4}{5} \times 15$$

$$= 40 + 4 \times 3$$

$$= 40 + 12 = 52$$

$$\text{సగటు } (\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$$

$$= 47.5 + \frac{29}{30} \times 15$$

$$= 47.5 + \frac{29}{2}$$

$$= 47.5 + 14.5 = 62$$

వ్యాఖ్యానం : బాహుళకము $= 52$ మరియు సగటు $= 62$. అనగా తరగతిలోని 52 మార్కులు పొందిన విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారు ,ఒక్కొక్క విద్యార్ధి యొక్క సగటు మార్కులు 62.

## అభ్యాసం - 14.2

1. క్రింది దత్తాంశానికి సగటు మరియు బాహుళకములను కనుగొనుము . అదేవిధంగా అట్టి కేంద్ర స్థాన విలువలను పోల్చి వ్యాఖ్యానించుము .

| వయస్సు (సం॥లలో) | 5-15 | 15-25 | 25-35 | 35-45 | 45-55 | 55-65 |
|---|---|---|---|---|---|---|
| రోగుల సంఖ్య | 6 | 11 | 21 | 23 | 14 | 5 |

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యం ($f_i$) | తరగతి మధ్యవిలువ ($x_i$) | $f_i x_i$ |
|---|---|---|---|
| 5-15 | 6 | 10 | 60 |
| 15-25 | 11 | 20 | 220 |
| 25-35 | 21→ $f_0$ | 30 | 630 |
| 35-45 | 23→ $f_1$ | 40 | 920 |
| 45-55 | 14→ $f_2$ | 50 | 700 |
| 55-65 | 5 | 60 | 300 |
| | $\sum f_i = 80$ | | $\sum f_i x_i = 2830$ |

బాహుళకము : గరిష్ఠ పౌనఃపున్యం=23. కావున బాహుళక తరగతి=35-45

$$l = 35, f_1 = 23,\ f_0 = 21, f_2 = 14, h = 10$$

$$\text{బాహుళకము} = l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$$

$$= 35 + \left(\frac{23 - 21}{2 \times 23 - 21 - 14}\right) \times 10$$

$$= 35 + \left(\frac{2}{46 - 35}\right) \times 10$$

$$= 35 + \frac{20}{11} = 35 + 1.8 = 36.8$$

BALABHADRA SURESH

సగటు $(\bar{x}) = \frac{\sum f_i x_i}{\sum f_i} = \frac{2380}{80} = 35.37$

వ్యాఖ్యానం : బాహుళకము = 36.8 మరియు సగటు = 35.57. అనగా వైద్యశాలలో 36.8 సం||లు వయస్సు గల రోగులు ఎక్కువ మంది ఉన్నారు .రోగుల యొక్క సగటు వయస్సు 35.37 సం ||లు .

2. క్రింది పట్టిక నుండి విద్యుత్ పరికరాల జీవితకాల బహుళకాన్ని కనుగొనుము .

| జీవితకాలం (గంటలలో) | 0 - 20 | 20 - 40 | 40 - 60 | 60 - 80 | 80 - 100 | 100 - 120 |
|---|---|---|---|---|---|---|
| పౌనఃపున్యం | 10 | 35 | 52 | 61 | 38 | 29 |

సాధన ::

| జీవితకాలం (గంటలలో ) | పౌనఃపున్యం |
|---|---|
| 0-20 | 10 |
| 20-40 | 35 |
| 40-60 | 52→ $f_0$ |
| 60-80 | 61→ $f_1$ |
| 80-100 | 38→ $f_2$ |
| 100-120 | 29 |

గరిష్ఠ పౌనఃపున్యం=61.

కావున బాహుళక తరగతి=60-80

$l = 60, f_1 = 61,\ f_0 = 52, f_2 = 38, h = 20$

బాహుళకము $= l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$

$= 60 + \left(\frac{61 - 52}{2 \times 61 - 52 - 38}\right) \times 20$

$= 60 + \left(\frac{9}{122 - 90}\right) \times 20$

$= 60 + \frac{9 \times 20}{32}$

$= 60 + \frac{45}{8} = 60 + 5.625 = 65.625$ గంటలు

3. క్రింది పట్టిక నుండి కుటుంబాల నెలసరి ఖర్చుల బాహుళకాన్ని కనుక్కోండి . అదేవిధంగా నెలసరి సరాసరి ఖర్చును కనుక్కోండి .

| నెలసరి ఖర్చు (రూపాయలలో) | 1000-1500 | 1500-2000 | 2000-2500 | 2500-3000 | 3000-3500 | 3500-4000 | 4000-4500 | 4500-5000 |
|---|---|---|---|---|---|---|---|---|
| కుటుంబాల సంఖ్య | 24 | 40 | 33 | 28 | 30 | 22 | 16 | 7 |

సాధన :

| నెలసరి ఖర్చు (రూపాయలలో ) | పౌనఃపున్యం $(f_i)$ | తరగతి మధ్యవిలువ$(x_i)$ | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|
| 1000-1500 | 24→ $f_0$ | 1250 | -4 | -96 |
| 1500-2000 | 40→ $f_1$ | 1750 | -3 | -120 |
| 2000-2500 | 33→ $f_2$ | 2250 | -2 | -66 |
| 2500-3000 | 28 | 2750 | -1 | -28 |
| 3000-3500 | 30 | 3250→ $a$ | 0 | 0 |
| 3500-4000 | 22 | 3750 | 1 | 22 |
| 4000-4500 | 16 | 4250 | 2 | 32 |
| 4500-5000 | 7 | 4750 | 3 | 21 |
| | $\sum f_i = 200$ | | $\sum f_i u_i = -310 + 75 = -235$ | |

బాహుళకము : గరిష్ఠ పౌనఃపున్యం=40. కావున బాహుళక తరగతి=1500-2000

$l = 1500, f_1 = 40,\ f_0 = 24, f_2 = 33, h = 500$

$$\text{బాహుళకము} = l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$$

$$= 1500 + \left(\frac{40 - 24}{2 \times 40 - 24 - 33}\right) \times 500$$

$$= 1500 + \left(\frac{16}{80 - 57}\right) \times 500$$

$$= 1500 + \frac{16 \times 500}{23}$$

$$= 1500 + \frac{8000}{23} = 1500 + 347.83 = 1847.83$$

సగటు (సరాసరి):

$a = 3250, \quad h = 500\ ,\ \sum f_i = 200\ , \sum f_i u_i\ = -235$

$$\text{సరాసరి } (\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$$

$$= 3250 + \left(\frac{-235}{200}\right) \times 500$$

$$= 3250 - \frac{235 \times 5}{2}$$

$$= 3250 - \frac{1175}{2} = 3250 - 587.5 = 2662.5$$

4. క్రింది దత్తాంశానికి బాహుళకము మరియు సగటులను కనుగొనుము . అదేవిధంగా అట్టి కేంద్ర స్థాన విలువలను పోల్చి వ్యాఖ్యానించుము.

| విద్యార్థుల సంఖ్య | 15-20 | 20-25 | 25-30 | 30-35 | 35-40 | 40-45 | 45-50 | 50-55 |
|---|---|---|---|---|---|---|---|---|
| రాష్ట్రాల సంఖ్య | 3 | 8 | 9 | 10 | 3 | 0 | 0 | 2 |

సాధన :

| విద్యార్థుల సంఖ్య | రాష్ట్రాల సంఖ్య ($f_i$) | తరగతి మధ్యవిలువ ($x_i$) | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ |
|---|---|---|---|---|
| 15-20 | 3 | 17.5 | -3 | -9 |
| 20-25 | 8 | 22.5 | -2 | -16 |
| 25-30 | 9→ $f_0$ | 27.5 | -1 | -9 |
| 30-35 | 10→ $f_1$ | 32.5→ $a$ | 0 | 0 |
| 35-40 | 3→ $f_2$ | 37.5 | 1 | 3 |
| 40-45 | 0 | 42.5 | 2 | 0 |
| 45-50 | 0 | 47.5 | 3 | 0 |
| 50-55 | 2 | 52.5 | 4 | 8 |
| | $\sum f_i = 35$ | | $\sum f_i u_i\ = -34 + 11 = -23$ | |

బాహుళకము : గరిష్ఠ పౌనఃపున్యం=10. కావున బాహుళక తరగతి=30-35

$l = 30, f_1 = 10,\ f_0 = 9, f_2 = 3, h = 5$

$$\text{బాహుళకము} = l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$$

$$= 30 + \left(\frac{10 - 9}{2 \times 10 - 9 - 3}\right) \times 5$$

$$= 30 + \left(\frac{1}{20 - 12}\right) \times 5$$

BALABHADRA SURESH

$$= 30 + \frac{5}{8} = 30 + 0.625 = 30.625$$

సగటు :

$a = 32.5, \quad h = 5 \ , \sum f_i = 35 \, , \sum f_i u_i = -23$

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$$= 32.5 + \left(\frac{-23}{35}\right) \times 5$$

$$= 32.5 - \frac{23}{7} = 32.5 - 3.3 = 29.2$$

వ్యాఖ్యానం : బాహుళకము = 30.625 మరియు సగటు = 29.2. అనగా ఎక్కువ పాఠశాలల్లో ఉపాధ్యాయ –విద్యార్థి నిష్పత్తి 30.625 గా ఉంది . సరాసరి వారి నిష్పత్తి 29.2 గా ఉంది .

5. క్రింది దత్తాంశమునకు బాహుళకము కనుగొనుము .

| పరుగులు | 3000-4000 | 4000-5000 | 5000-6000 | 6000-7000 | 7000-8000 | 8000-9000 | 9000-10000 | 10000-11000 |
|---|---|---|---|---|---|---|---|---|
| బ్యాట్స్‌మెన్‌ల సంఖ్య | 4 | 18 | 9 | 7 | 6 | 3 | 1 | 1 |

సాధన:

| పరుగులు | బ్యాట్స్ మెన్ ల సంఖ్య |
|---|---|
| 3000-4000 | 4→ $f_0$ |
| 4000-5000 | 18→ $f_1$ |
| 5000-6000 | 9→ $f_2$ |
| 6000-7000 | 7 |
| 7000-8000 | 6 |
| 8000-9000 | 3 |
| 9000-10000 | 1 |
| 10000-11000 | 1 |

గరిష్ఠ పౌనఃపున్యం=18.

కావున బాహుళక తరగతి 4000-5000

.

$l = 4000, f_1 = 18, \ f_0 = 4, f_2 = 9, h = 1000$

బాహుళకము $= l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$

$$= 4000 + \left(\frac{18 - 4}{2 \times 18 - 4 - 9}\right) \times 1000$$

$$= 4000 + \left(\frac{14}{36 - 13}\right) \times 1000$$

$$= 4000 + \frac{14000}{23} = 4000 + 608.7$$

$= 4608.7$ పరుగులు

6. క్రింది దత్తాంశమునకు బాహుళకము కనుగొనుము.

| కార్ల సంఖ్య | 0 - 10 | 10 - 20 | 20 - 30 | 30 - 40 | 40 - 50 | 50 - 60 | 60 - 70 | 70 - 80 |
|---|---|---|---|---|---|---|---|---|
| పౌనఃపున్యం | 7 | 14 | 13 | 12 | 20 | 11 | 15 | 8 |

సాధన ::

| కార్ల సంఖ్య | పౌనఃపున్యం |
|---|---|
| 0-10 | 7 |
| 10-20 | 14 |
| 20-30 | 13 |
| 30-40 | 12→ $f_0$ |
| 40-50 | 20→ $f_1$ |
| 50-60 | 11→ $f_2$ |

BALABHADRA SURESH

| | |
|---|---|
| 60-70 | 15 |
| 70-80 | 8 |

గరిష్ఠ పౌనఃపున్యం=20. కావున బాహుళక తరగతి 40-50

$l = 40, f_1 = 20,\ f_0 = 12, f_2 = 11, h = 10$

బాహుళకము $= l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$

$$= 40 + \left(\frac{20 - 12}{2 \times 20 - 12 - 11}\right) \times 10$$

$$= 40 + \left(\frac{8}{40 - 23}\right) \times 10 = 40 + \frac{80}{17} = 40 + 4.7 = 44.7$$ కార్లు

## అవర్గీకృత దత్తాంశానికి మధ్యగతము :

1. ఇవ్వబడిన దత్తాంశములోని రాశుల లేదా పరిశీలనాంశాల యొక్క మధ్యవిలువను మధ్యగతము అందురు .
2. ఇవ్వబడిన n రాశులను ఆరోహణ క్రమం లో అమర్చుకోవాలి .
   a. n బేసి సంఖ్య అయితే మధ్యగతము=$\left(\frac{n+1}{2}\right)$ వ రాశి అవుతుంది .
   b. n సరి సంఖ్య అయితే మధ్యగతము = $\left(\frac{n}{2}\right)$ వ రాశి మరియు $\left(\frac{n}{2}+1\right)$ వ రాశుల సరాసరి

   n సరి సంఖ్య అయితే మధ్యగతము = $\dfrac{\left(\frac{n}{2}\right) \text{ వ రాశి} + \left(\frac{n}{2}+1\right) \text{ వ రాశి}}{2}$

ఉదాహరణ : క్రింది దత్తాంశమునకు మధ్యగతము కనుగొనుము .

| సాధించిన మార్కులు | 20 | 29 | 28 | 33 | 42 | 38 | 43 | 25 |
|---|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 6 | 28 | 24 | 15 | 2 | 4 | 1 | 20 |

సాధన :

| సాధించిన మార్కులు | విద్యార్థుల సంఖ్య | సంచిత పౌనఃపున్యము |
|---|---|---|
| 20 | 6 | 6 |
| 25 వరకు | 6 + 20 = 26 | 26 |
| 28 వరకు | 26 + 24 = 50 | 50 |
| 29 వరకు | 50 + 28 = 78 | 78 |
| 33 వరకు | 78 + 15 = 93 | 93 |
| 38 వరకు | 93 + 4 = 97 | 97 |
| 42 వరకు | 97 + 2 = 99 | 99 |
| 43 వరకు | 99 + 1 = 100 | 100 |

ఇక్కడ 'n'=100. ఇది ఒక సరి సంఖ్య

$\frac{n}{2} = \frac{100}{2} = 50$ మరియు $\frac{n}{2} + 1 = 50 + 1 = 51$

50 వ రాశి = 28 మరియు 51 వ రాశి =29

ANDHRA PRADESH SURESH

మధ్యగతము $= \frac{28+29}{2} = \frac{57}{2} = 28.5$

**వర్గీకృత దత్తాంశానికి మధ్యగతము**

ఏ తరగతి యొక్క సంచిత పౌనఃపున్యం $\frac{n}{2}$ ను మొదటిసారి అధిగమిస్తుందో ఆ తరగతిని మధ్యగత తరగతిగా తీసుకోవాలి .

మధ్యగతము $= l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$

ఇందులో $l$ = మధ్యగత తరగతి దిగువ హద్దు ,

$n$ = దత్తాంశంలోని రాశుల సంఖ్య ,

$cf$ = మధ్యగత తరగతి ముందు తరగతి యొక్క సంచిత పౌనఃపున్యం ,

$f$ = మధ్యగత తరగతి యొక్క పౌనఃపున్యం,

$h$ = మధ్యగత తరగతి పొడవు .

ఉదాహరణ :క్రింది దత్తాంశానికి మధ్యగతము కనుగొనుము .

| మార్కులు | 0-10 | 10-20 | 20-30 | 30-40 | 40-50 | 50-60 | 60-70 | 70-80 | 80-90 | 90-100 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 5 | 3 | 4 | 3 | 3 | 4 | 7 | 9 | 7 | 8 |

Sol:

| మార్కులు | విద్యార్థుల సంఖ్య $(f)$ | సంచిత పౌనఃపున్యం $(cf)$ |
|---|---|---|
| 0-10 | 5 | 5 |
| 10-20 | 3 | 8 |
| 20-30 | 4 | 12 |
| 30-40 | 3 | 15 |
| 40-50 | 3 | 18 |
| 50-60 | 4 | $22 \rightarrow cf$ |
| 60-70 | $7 \rightarrow f$ | 29 |
| 70-80 | 9 | 38 |
| 80-90 | 7 | 45 |
| 90-100 | 8 | 53 |
| | n = 53 | |

$\frac{n}{2} = \frac{53}{2} = 26.5.$

సంచిత పౌనఃపున్యం నుండి $\frac{n}{2} = 26.5$ మొదటిసారి దాటిన సంచిత పౌనఃపున్యం = 29

మధ్యగత తరగతి $= 60 - 70$

$l = 60, \quad cf = 22, \quad f = 7, \quad h = 10$

మధ్యగతము $= l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$

$$= 60 + \left(\frac{26.5 - 22}{7}\right) \times 10$$

$$= 60 + \left(\frac{4.5}{7}\right) \times 10$$

$$= 60 + \frac{45}{7} = 60 + 6.43 = 66.43$$

BALABHADRA SURESH

ఉదాహరణ – 7 : క్రింది దత్తాంశమునుండి బాలికల ఎత్తుల మధ్యగతము కనుగొనుము .

| ఎత్తు (సెం.మీలలో) | బాలికల సంఖ్య |
|---|---|
| 140 కన్నా తక్కువ | 4 |
| 145 కన్నా తక్కువ | 11 |
| 150 కన్నా తక్కువ | 29 |
| 155 కన్నా తక్కువ | 40 |
| 160 కన్నా తక్కువ | 46 |
| 165 కన్నా తక్కువ | 51 |

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యము | సంచిత పౌనఃపున్యము |
|---|---|---|
| 140 కన్నా తక్కువ | 4 | 4 |
| 140-145 | 7 | 11 $\rightarrow cf$ |
| $l \leftarrow$ 145-150 | 18 $\rightarrow f$ | 29 |
| 150-155 | 11 | 40 |
| 155-160 | 6 | 46 |
| 160-165 | 5 | 51 |

n =51, $\frac{n}{2} = \frac{51}{2} = 25.5$. కావున మధ్యగత తరగతి =145 - 150

$l = 145, \quad cf = 11, \; f = 18, \; h = 5$

మధ్యగతము $= l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$

$= 145 + \left(\frac{25.5 - 11}{18}\right) \times 5$

$= 145 + \frac{14.5 \times 5}{18}$

$= 145 + \frac{72.5}{18} = 145 + 4.03 = 149.03$

బాలికల పొడవుల యొక్క మధ్యగతము = 149.03 సెం. మీ .

ఉదాహరణ -8: క్రింది దత్తాంశము యొక్క మధ్యగతము 525 మరియు దత్తాంశం లోని రాశుల మొత్తం 100 అయిన x, y విలువలను కనుగొనండి .

BALABHADRA SURESH

| CI | 0-100 | 100-200 | 200-300 | 300-400 | 400-500 | 500-600 | 600-700 | 700-800 | 800-900 | 900-1000 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Fr | 2 | 5 | $x$ | 12 | 17 | 20 | $y$ | 9 | 7 | 4 |

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యం (f) | సంచిత పౌనఃపున్యం (cf) |
|---|---|---|
| 0-100 | 2 | 2 |
| 100-200 | 5 | 7 |
| 200-300 | x | 7+x |
| 300-400 | 12 | 19+x |
| 400-500 | 17 | 36+x |
| 500-600 | 20 | 56+x |
| 600-700 | y | 56+x+y |
| 700-800 | 9 | 65+x+y |
| 800-900 | 7 | 72+x+y |
| 900-1000 | 4 | 76+x+y |

రాశుల మొత్తం n=100

కావున , 76+x+y=100

x+y=100-76

x+y=24----------(1)

మధ్యగతము =525, కావున మధ్యగత తరగతి =500 – 600

$l = 500, f = 20, cf = 36 + x, h = 100$

$$\text{మధ్యగతము} = l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$$

$$525 = 500 + \left(\frac{50 - [36 + x]}{20}\right) \times 100$$

$525 = 500 + (50 - 36 - x) \times 5$

$525 - 500 = (14 - x) \times 5$

$\frac{25}{5} = 14 - x$

$\Rightarrow 5 = 14 - x$

$\Rightarrow x = 14 - 5$

$\Rightarrow x = 9$

(1)నుండి : $9 + y = 24 \Rightarrow y = 24 - 9 \Rightarrow y = 15$

## వివిధ కేంద్రీయస్థాన విలువలు – ప్రత్యేక సందర్భములు

1. అంకమధ్యమము దత్తాంశములోని అన్నీ రాశుల విలువలను (అత్యల్ప ,అత్యధిక విలువలు కూడా ) పరిగణనలోనికి తీసుకొంటుంది . కనుక అంకమధ్యమము అత్యంత విశ్వసనీయ మైన కేంద్రీయస్థాన విలువ అంటాం .
2. దత్తాంశములోని విడి విడి రాశులు , ప్రత్యేకంగా అంత్యమ రాశుల విలువలకు ,ప్రాముఖ్యత లేనప్పుడు మధ్యగతమును అనువైన కేంద్రీయస్థాన విలువగా తీసుకుంటాం .
3. పలుమార్లు పునరావృతమగు , బహు ప్రముఖ్యముగల రాసులను గుర్తించవలసిన సందర్భములలో బాహుళకమును కేంద్రీయస్థాన విలువగా తీసుకుంటాం.

BALABHADRA SURESH

ఉదాహరణ : i) ఎక్కువ మంది వీక్షించే టెలివిజన్ ప్రోగ్రాము కనుగొనుటకు.

ii) ఎక్కువ అమ్మకముగల వస్తువు కనుగొనుటకు .

iii) ఎక్కువ మంది ఉపయోగించు వాహనము రంగు కనుగొనుటకు బాహుళ కం ఉపయోగిస్తారు .

## EXERCISE - 14.3

1. క్రింది దత్తాంశమునకు అంకమధ్యమము , మధ్యగతము , బాహుళకములను కనుగొని వానిని పోల్చండి .

| నెలవారి వినియోగం(యూ) | 65-85 | 85-105 | 105-125 | 125-145 | 145-165 | 165-185 | 185-205 |
|---|---|---|---|---|---|---|---|
| వినియోగదారుల సంఖ్య | 4 | 5 | 13 | 20 | 14 | 8 | 4 |

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యం $(f_i)$ | తరగతి మధ్యవిలువ$(x_i)$ | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ | సంచిత పౌనఃపున్యం |
|---|---|---|---|---|---|
| 65-85 | 4 | 75 | -3 | -12 | 4 |
| 85-105 | 5 | 95 | -2 | -10 | 9 |
| 105-125 | 13→ $f_0$ | 115 | -1 | -13 | 22→ $cf$ |
| 125-145 | 20→ $f_1$(f) | 135→ $a$ | 0 | 0 | 42 |
| 145-165 | 14→ $f_2$ | 155 | 1 | 14 | 56 |
| 165-185 | 8 | 175 | 2 | 16 | 64 |
| 185-205 | 4 | 195 | 3 | 12 | 68 |
| | $n = \sum f_i = 68$ | | $\sum f_i u_i = -35 + 42 = 7$ | | |

సగటు :

$a = 135, \ \sum f_i u_i = 7, \sum f_i = 68, h = 20$

సగటు $(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$

$= 135 + \left(\frac{7}{68}\right) \times 20$

$= 135 + \frac{7 \times 5}{17}$

$= 135 + \frac{35}{17} = 135 + 2.06 = 137.06$

బాహుళకము :

గరిష్ఠ పౌనఃపున్యం=20. కావున బాహుళక తరగతి =125-145

$l = 125, f_1 = 20, \ f_0 = 13, f_2 = 14, h = 20$

బాహుళకము $= l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$

$= 125 + \left(\frac{20 - 13}{2 \times 20 - 13 - 14}\right) \times 20$

$= 125 + \left(\frac{7 \times 20}{40 - 27}\right)$

$= 125 + \frac{140}{13}$

$= 125 + 10.77 = 135.77$

BALABHADRA SURESH

మధ్యగతము :

n =68, $\frac{n}{2} = \frac{68}{2} = 34$. కావున మధ్యగత తరగతి = 125 – 145.

$l = 125, \quad cf = 22, \quad f = 20, \quad h = 20$

$$\text{మధ్యగతము} = l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$$

$$= 125 + \left(\frac{34 - 22}{20}\right) \times 20$$

$$= 125 + 12 = 137$$

మధ్యగతము = 137 units, సగటు = 137.06 units, బాహుళకము = 135.77 units.

2. క్రింది పట్టికలో ఇవ్వబడిన 60 రాశుల మధ్యగతం 28.5, అయిన x , y విలువలు కనుగొనుము .

| తరగతిఅంతరం | 0-10 | 10-20 | 20-30 | 30-40 | 40-50 | 50-60 |
|---|---|---|---|---|---|---|
| పౌనఃపున్యము | 5 | x | 20 | 15 | y | 5 |

సాధన ::

| తగతి అంతరం | పౌనఃపున్యం | సంచిత పౌనఃపున్యం |
|---|---|---|
| 0-10 | 5 | 5 |
| 10-20 | X | 5+x |
| 20-30 | 20 | 25+x |
| 30-40 | 15 | 40+x |
| 40-50 | Y | 40+x+y |
| 50-60 | 5 | 45+x+y |
| | n= 45+x+y | |

రాశుల సంఖ్య n=60 . కావున , $45 + x + y = 60$

$x + y = 60 - 45 \Rightarrow x + y = 15$-----(1)

మధ్యగతము =28.5. కావున మధ్యగత తరగతి =20-30

$l = 20, \frac{n}{2} = 30, f = 20, cf = 5 + x, h = 10$

$$\text{మధ్యగతము} = l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$$

$$28.5 = 20 + \left(\frac{30 - [5+x]}{20}\right) \times 10$$

$$28.5 = 20 + \left(\frac{30 - 5 - x}{2}\right)$$

$$28.5 - 20 = \frac{25 - x}{2}$$

$$8.5 = \frac{25 - x}{2}$$

$$8.5 \times 2 = 25 - x$$

$$17 = 25 - x$$

$$x = 25 - 17$$

$$\therefore x = 8$$

$$From(1) \;\; x + y = 15$$

$$8 + y = 15$$

$$y = 15 - 8$$

$$y = 7$$

BALABHADRA SURESH

3. కింది విభాజన పట్టిక నుండి పాలసీదారుల మధ్యగతం కనుగొనండి .

| వయస్సు (సం॥) | 20 కన్నా తక్కువ | 25 కన్నా తక్కువ | 30కన్నా తక్కువ | 35 కన్నా తక్కువ | 40కన్నా తక్కువ | 45కన్నా తక్కువ | 50 కన్నా తక్కువ | 55కన్నా తక్కువ | 60 కన్నా తక్కువ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పాలసీదారుల సంఖ్య | 2 | 6 | 24 | 45 | 78 | 89 | 92 | 98 | 100 |

Sol:

| వయస్సు (సం\|\|) | పౌనఃపున్యం (f) | సంచిత పౌనఃపున్యం |
|---|---|---|
| Below 20 | 2 | 2 |
| 20-25 | 4 | 6 |
| 25-30 | 18 | 24 |
| 30-35 | 21 | 45$\rightarrow cf$ |
| 35-40 | 33$\rightarrow f$ | 78 |
| 40-45 | 11 | 89 |
| 45-50 | 3 | 92 |
| 50-55 | 6 | 98 |
| 55-60 | 2 | 100 |
| | $n = \sum f_i = 100$ | |

n =100, $\frac{n}{2} = \frac{100}{2} = 50$. కావున మధ్యగత తరగతి = 35-40

$l = 35, \quad cf = 45, \quad f = 33, \quad h = 5$

మధ్యగతము $= l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$

$= 35 + \left(\frac{50 - 45}{33}\right) \times 5$

$= 35 + \frac{5 \times 5}{33}$

$= 35 + \frac{25}{33} = 35 + 0.76 = 35.76$

4. క్రింది పట్టిక నుండి చెట్టు యొక్క ఆకుల పొడవుల మధ్యగతము కనుగొనుము .

| ఆకు పొడవు (మి.మి) | 118-126 | 127-135 | 136-144 | 145-153 | 154-162 | 163-171 | 172-180 |
|---|---|---|---|---|---|---|---|
| ఆకుల సంఖ్య | 3 | 5 | 9 | 12 | 5 | 4 | 2 |

సాధన :

| Length (in mm) | Number of leaves | Cumulative Frequency |
|---|---|---|
| 118-126 | 3 | 3 |
| 127-135 | 5 | 8 |
| 136-144 | 9 | 17$\rightarrow cf$ |
| 145-153 | 12$\rightarrow f$ | 29 |
| 154-162 | 5 | 34 |
| 163-171 | 4 | 38 |
| 172-180 | 2 | 40 |
| | $n = \sum f_i = 40$ | |

n =40, $\frac{n}{2} = \frac{40}{2} = 20$. కావున మధ్యగత తరగతి =35-40

$l = \frac{144+145}{2} = \frac{289}{2} = 144.5, \quad cf = 17, \; f = 12, \; h = 9$

మధ్యగతము $= l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$

$= 144.5 + \left(\frac{20-17}{12}\right) \times 9$

$= 144.5 + \frac{3 \times 9}{12}$

$= 144.5 + \frac{9}{4} = 144.5 + 2.25 = 146.75.$

చెట్టు యొక్క ఆకుల పొడవుల మధ్యగతము =146.75 mm

5. క్రింది పౌనఃపున్య విభాజనము నుండి బల్బుల జీవితకాలమునకు మధ్యగతము కనుగొనండి .

| జీవితకాలం (గంటలలో) | 1500-2000 | 2000-2500 | 2500-3000 | 3000-3500 | 3500-4000 | 4000-4500 | 4500-5000 |
|---|---|---|---|---|---|---|---|
| బల్బుల సంఖ్య | 14 | 56 | 60 | 86 | 74 | 62 | 48 |

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యం | సంచిత పౌనఃపున్యం |
|---|---|---|
| 1500-2000 | 14 | 14 |
| 2000-2500 | 56 | 70 |
| 2500-3000 | 60 | 130→ $cf$ |
| 3000-3500 | 86→ $f$ | 216 |
| 3500-4000 | 74 | 290 |
| 4000-4500 | 62 | 352 |
| 4500-5000 | 48 | 400 |
| | $n = \sum f_i = 400$ | |

n =400 , $\frac{n}{2} = \frac{400}{2} = 200$. కావున మధ్యగత తరగతి =3000-3500

$l = 3000, \quad cf = 130, \; f = 86, \; h = 500$

మధ్యగతం $= l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$

$= 3000 + \left(\frac{200-130}{86}\right) \times 500$

$= 3000 + \frac{70 \times 250}{43}$

$= 3000 + \frac{17500}{43} = 3000 + 406.98 = 3406.98$

బల్బుల జీవితకాలమునకు మధ్యగతము =3406.98 గంటలు .

6. క్రింది పౌనఃపున్య విభాజనము నుండి ఇంటిపేర్లలోని అక్షరాల సంఖ్యకు అంకమధ్యమము , మధ్యగతము , బాహుళకము కనుగొనండి.

| అక్షరాల సంఖ్య | 1-4 | 4-7 | 7-10 | 10-13 | 13-16 | 16-19 |
|---|---|---|---|---|---|---|
| ఇంటిపేర్ల సంఖ్య | 6 | 30 | 40 | 16 | 4 | 4 |

BALABHADRA SURESH

Sol:

| తరగతి అంతరం | పౌనఃపున్యం | తరగతి మధ్యవిలువ ( $x_i$ ) | $u_i = \frac{x_i - a}{h}$ | $f_i u_i$ | సంచిత పౌనఃపున్యం |
|---|---|---|---|---|---|
| 1-4 | 6 | 2.5 | -2 | -12 | 6 |
| 4-7 | 30→ $f_0$ | 5.5 | -1 | -30 | 36→ $cf$ |
| 7-10 | 40→ $f_1$(f) | 8.5→ $a$ | 0 | 0 | 76 |
| 10-13 | 16→ $f_2$ | 11.5 | 1 | 16 | 92 |
| 13-16 | 4 | 14.5 | 2 | 8 | 96 |
| 16-19 | 4 | 17.5 | 3 | 12 | 100 |
| | $n = \sum f_i = 100$ | | $\sum f_i u_i = -42 + 36 = -6$ | | |

మధ్యగతము:

n =100, $\frac{n}{2} = \frac{100}{2} = 50$. కావున మధ్యగత తరగతి =7-10.

$l = 7, \quad cf = 36, \quad f = 40, \quad h = 3$

$$\text{మధ్యగతము} = l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$$

$$= 7 + \left(\frac{50 - 36}{40}\right) \times 3$$

$$= 7 + \frac{14 \times 3}{40}$$

$$= 7 + \frac{21}{20} = 7 + 1.05 = 8.05$$

అంకగణిత మధ్యమం :

$a = 8.5, \ \sum f_i u_i = -6, \sum f_i = 100, h = 3$

$$\text{అంకగణిత మధ్యమం}(\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$$

$$= 8.5 + \left(\frac{-6}{100}\right) \times 3$$

$$= 8.5 - \frac{18}{100} = 8.5 - 0.18 = 8.32.$$

బాహుళకము :

గరిష్ఠ పౌనఃపున్యం =40. కావున బాహుళక తరగతి == 7-10

$l = 7, f_1 = 40, \ f_0 = 30, f_2 = 16, h = 3$

$$\text{బాహుళకము} = l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$$

$$= 7 + \left(\frac{40 - 30}{2 \times 40 - 30 - 16}\right) \times 3$$

$$= 7 + \frac{10 \times 3}{80 - 46}$$

$$= 7 + \frac{30}{34} = 7 + \frac{15}{17} = 7 + 0.88 = 7.88$$

మధ్యగతము $= 8.05$, అంకగణిత మధ్యమం $= 8.32$, బాహుళకము $= 7.88$

7. క్రింది విభాజన పట్టికలో 30 మంది విద్యార్థుల బరువులు ఇవ్వబడ్డాయి . వారి బరువుల మధ్యగతము కనుగొనండి

| భారము(కి.గ్రా) | 40-45 | 45-50 | 50-55 | 55-60 | 60-65 | 65-70 | 70-75 |
|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 2 | 3 | 8 | 6 | 6 | 3 | 2 |

BALABHADRA SURESH

సాధన ::

| తరగతి అంతరం | పౌనఃపున్యం | సంచిత పౌనఃపున్యం |
|---|---|---|
| 40-45 | 2 | 2 |
| 45-50 | 3 | 5 |
| 50-55 | 8 | 13→ $cf$ |
| 55-60 | 6→ $f$ | 19 |
| 60-65 | 6 | 25 |
| 65-70 | 3 | 28 |
| 70-75 | 2 | 30 |
| | $n = \sum f_i = 30$ | |

n =30, $\frac{n}{2} = \frac{30}{2} = 15$. కావున మధ్యగత తరగతి = 55-60.

$l = 55, \quad cf = 13, \ f = 6, \ h = 5$

మధ్యగతము $= l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$

$$= 55 + \left(\frac{15 - 13}{6}\right) \times 5$$

$$= 55 + \frac{2 \times 5}{6} = 55 + \frac{5}{3} = 55 + 1.67 = 56.67$$

బరువుల మధ్యగతము =56.67 kg.

## సంచిత పౌనఃపున్యముల రేఖాచిత్రములు

1. ఓజీవ్ వక్రాలు గీయుటలో X-అక్షము పై హద్దులను , Y-అక్షముపై సంచిత పౌనఃపున్యములను తీసుకోవలెను .
2. ఆరోహణ సంచిత పౌనఃపున్య వక్రము :

   తరగతి యొక్క ఎగువ హద్దులను x –నిరూపకం గాను ,దానికి సంబంధించిన ఆరోహణ సంచితపౌనఃపున్యములను y- నిరూపకం గాను తీసుకొని ఆ బిందువులను గ్రాఫు తలంపై గుర్తించి వాటిని సరళ వక్రం తో కలుపగా వచ్చేది ఆరోహణ సంచిత పౌనఃపున్య వక్రము లేదా ఓజీవ్ వక్రము .
3. అవరోహణ సంచిత పౌనఃపున్య వక్రము :

   తరగతి యొక్క దిగువ హద్దులను x –నిరూపకం గాను ,దానికి సంబంధించిన అవరోహణ సంచితపౌనఃపున్యములను y- నిరూపకం గాను తీసుకొని ఆ బిందువులను గ్రాఫు తలంపై గుర్తించి వాటిని సరళ వక్రం తో కలుపగా వచ్చేది అవరోహణ సంచిత పౌనఃపున్య వక్రము లేదా ఓజీవ్ వక్రము.
4. ఒకే దత్తాంశం యొక్క రెండు ఓజీవ్ వక్రాలు పరస్పరం ఖండించుకొన్న బిందువు నుండి X –అక్షం మీదికి గీచిన లంబపాదము ఆ దత్తాంశము యొక్క మధ్యగతమును తెలుపుతుంది .

BALABHADRA SURESH

ఉదాహరణ -9. సంగారెడ్డి ప్రాంతములోని 30 అంగళ్ళ యొక్క సంవత్సర ఆదాయములు క్రింది పట్టిక రూపంలో ఇవ్వబడ్డాయి.

| లాభము(లక్ష `) | అంగళ్ళ సంఖ్య |
|---|---|
| 5 కన్నా ఎక్కువ లేక సమానం | 30 |
| 10 కన్నా ఎక్కువ లేక సమానం | 28 |
| 15 కన్నా ఎక్కువ లేక సమానం | 16 |
| 20 కన్నా ఎక్కువ లేక సమానం | 14 |
| 25 కన్నా ఎక్కువ లేక సమానం | 10 |
| 30 కన్నా ఎక్కువ లేక సమానం | 7 |
| 35 కన్నా ఎక్కువ లేక సమానం | 3 |

పై దత్తాంశమునకు రెండు ఓజీవ్ వక్రాలు గీయండి. అందు నుండి లాభముల యొక్క మధ్యగతము కనుగొనండి.

.

సాధన :

| తరగతి అంతరం | పౌనఃపున్యం | ఎగువ హద్దు | ఆరోహణ సంచిత పౌనఃపున్యం | బిందువులు | దిగువ హద్దు | అవరోహణ సంచిత పౌనఃపున్యం | బిందువులు |
|---|---|---|---|---|---|---|---|
| 5-10 | 2 | 10 | 2 ↓ | (10,2) | 5 | 30 | (5,30) |
| 10-15 | 12 | 15 | 14 | (15,14) | 10 | 28 | (10,28) |
| 15-20 | 2 | 20 | 16 | (20,16) | 15 | 16 | (15,16) |
| 20-25 | 4 | 25 | 20 | (25,20) | 20 | 14 | (20,14) |
| 25-30 | 3 | 30 | 23 | (30,23) | 25 | 10 | (25,10) |
| 30-35 | 4 | 35 | 27 | (35,27) | 30 | 7 | (30,7) |
| 35-40 | 3 | 40 | 30 | (40,30) | 35 | 3 ↑ | (35,3) |

BALABHADRA SURESH




## అభ్యాసము - 14.4

1. 50 మంది శ్రామికుల దినసరి భత్యములు క్రింది పౌనఃపున్య విభాజనములో ఇవ్వబడ్డాయి.

| దినసరి(` లలో) | 250-300 | 300-350 | 350-400 | 400-450 | 450-500 |
|---|---|---|---|---|---|
| శ్రామికుల సంఖ్య | 12 | 14 | 8 | 6 | 10 |

ఈ దత్తాంశమునకు ఆరోహణ సంచిత పౌనఃపున్యములను తయారు చేసి, ఓజీవ్ వక్రము గీయండి.

సాధన :

| దినసరి (in Rupees) | శ్రామికుల సంఖ్య | ఎగువ హద్దు | ఆరోహణ సంచిత పౌనఃపున్యం | బిందువులు |
|---|---|---|---|---|
| 250-300 | 12 | 300 | 12 | (300,12) |
| 300-350 | 14 | 350 | 26 | (350,26) |
| 350-400 | 8 | 400 | 34 | (400,34) |
| 400-450 | 6 | 450 | 40 | (450,40) |
| 450-500 | 10 | 500 | 50 | (500,50) |



2. ఒక పాఠశాలలో జరిగిన వైద్య పరీక్షలలో తరగతిలోని 35 మంది విద్యార్థుల బరువులు క్రింది పట్టికలో ఇవ్వబడ్డాయి.

| బరువు (కి.గ్రా) | విద్యార్థుల సంఖ్య |
|---|---|
| 38 కన్నా తక్కువ | 0 |
| 40 కన్నా తక్కువ | 3 |
| 42 కన్నా తక్కువ | 5 |
| 44 కన్నా తక్కువ | 9 |
| 46 కన్నా తక్కువ | 14 |
| 48 కన్నా తక్కువ | 28 |
| 50 కన్నా తక్కువ | 32 |
| 52 కన్నా తక్కువ | 35 |

ఆరోహణ సంచిత పౌనఃపున్య వక్రము గీచి దాని నుండి మధ్యగతమును గుర్తించండి. ఈ దత్తాంశమునకు సూత్ర సహాయంతో మధ్యగతము కనుగొని రెండు విలువలు సరిచూడండి.

సాధన :

| బరువు (in kg) | విద్యార్థుల సంఖ్య (f) | ఆరోహణ సంచిత పౌనఃపున్యం (y) | ఎగువ హద్దు (x) | బిందువు (x,y) |
|---|---|---|---|---|
| 0-38 | 0 | 0 | 38 | (38,0) |
| 38-40 | 3 | 3 | 40 | (40,3) |
| 40-42 | 2 | 5 | 42 | (42,5) |
| 42-44 | 4 | 9 | 44 | (44,9) |
| 44-46 | 5 | 14→ $cf$ | 46 | (46,14) |
| 46-48 | 14→ $f$ | 28 | 48 | (48,28) |
| 48-50 | 4 | 32 | 50 | (50,32) |
| 50-52 | 3 | 35 | 52 | (52,35) |

$$\frac{n}{2} = \frac{35}{2} = 17.5$$

కావున Y-నిరూపకం =17.5. రేఖాచిత్రం నుండి దీని X- *నిరూపకం* = 46.5.

∴ మధ్యగతము =46.5

మధ్యగతము (సూత్రమునుపయోగించి ):

$\frac{n}{2} = \frac{35}{2} = 17.5.$ కావున మధ్యగత తరగతి =46-48.

$l = 46, \quad cf = 14, \; f = 14, \; h = 2$

$$\text{మధ్యగతము} = l + \left(\frac{\frac{n}{2} - cf}{f}\right) \times h$$

$$= 46 + \left(\frac{17.5 - 14}{14}\right) \times 2$$

$$= 46 + \frac{3.5}{7} = 46 + 0.5 = 46.5$$

BALABHADRA SURESH




3. ఒక గ్రామములోని 100 మంది రైతులు పొలములలో హెక్టారుకు దిగుబడి ధాన్యము క్రింది విభాజనము నందు ఇవ్వబడింది.

| ధాన్యం దిగుబడి (క్వింటాల్/టాక్టర్) | 50-55 | 55-60 | 60-65 | 65-70 | 70-75 | 75-80 |
|---|---|---|---|---|---|---|
| రైతుల సంఖ్య | 2 | 8 | 12 | 24 | 38 | 16 |

ఈ దత్తాంశమునకు అవరోహణ సంచిత పౌనఃపున్యము తయారు చేసి ఓజీవ్ వక్రము గీయండి.

sol:

| ధాన్యం దిగుబడి (Qui/Hec) | రైతుల సంఖ్య (f) | దిగువ హద్దు(x) | అవరోహణ సంచిత పౌనఃపున్యం (y) | బిందువులు (x,y) |
|---|---|---|---|---|
| 50-55 | 2 | 50 | 100 | (50,100) |
| 55-60 | 8 | 55 | 98 | (55,98) |
| 60-65 | 12 | 60 | 90 | (60,90) |
| 65-70 | 24 | 65 | 78 | (65,78) |
| 70-75 | 38 | 70 | 54 | (70,54) |

| | | | | |
|---|---|---|---|---|
| 75-80 | 16 | 75 | 16 | (75,16) |




# THANK YOU

# BALABHADRA SURESH